# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.05.07.2025.**

## <u>మద్యం సేవించి వాహనాలు నడిపిన 280 వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు</u>

విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది.

ఈ నేపధ్యంలో ది.**05-07-2025** వ తేదిన 1వ, 3వ,5వ మరియు 6వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 280 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ మరియు ఏడవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (రైల్వే కోర్టు) కోర్ట్ లలో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి గార్లు శ్రీ లెనిన్ బాబు గారు, శ్రీ ఆర్.వి.ఎస్.శర్మ గార్లు 09 మందికి ఒకొక్కరికి రూ.15,000/- చొప్పున రూ.1,35,000/- మరియు మిగిలిన 271 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రూ.10,000/- చొప్పున రూ. 27,10,000/- మొత్తం 280 మందికి రూ. 28,45,000/- జరిమానా విధించడం జరిగింది.

ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేయటం జరిగింది.

*  *  *